నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, ఆదివారం 27 ఏప్రిల్ 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# గిరిజన చట్టాలు.. వలసవాదానంతర మార్పులు

గ్రూప్స్-1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే



**భారత్ లాంటి బహుళ సాంస్కృతిక వ్యవస్థలో గిరిజన సంప్రదాయ చట్టాలు అంతర్లీనంగా ఉంటాయి. సాధారణ అభిప్రాయానికి విరుద్ధంగా, గిరిజన చట్టాలు, వాటితో అనుసంధానమైన సంస్థలు అభివృద్ధి చెందాయి. చైతన్యాన్ని ప్రదర్శించి సంస్థలను, చట్టాలను తమ సవాళ్లకు అనుగుణంగా మార్చుకొన్నాయి. వలసవాద పాలనలో ఏర్పరచుకున్న అవగాహన, వలసరాజ్యానంతర ప్రక్రియలు తదితర వివరాలను తెలుసుకుందాం.**

గిరిజన సంస్కృతి, సమాజం

- వలస పాలనలో ఈశాన్య ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో అప్పుడప్పుడు క్రమపద్ధతిలో కాకున్నా గిరిజన చట్టాలను ప్రమాణీకరించిన పత్రాల రూపంలో క్రోడీకరించడం ప్రారంభించింది.
- వలస పాలకులు గిరిజన సంప్రదాయ చట్టాలను విచ్ఛిన్న దృక్పథంతోనే చూశారు. వారు పౌర చట్టానికి సంబంధించిన విషయాలకే పరిమితమయ్యారు.
- నేరం అనే అంశంపై సాధారణమైన గిరిజనుల భావననే వారు విస్మరించారు. నేర విషయాలకు సంబంధించిన అన్ని గిరిజన చట్టాలు, పద్ధతులను భారత శిక్షాస్మృతితో భర్తీ చేశారు.
- గిరిజనులకు సంప్రదాయబద్ధంగా సంక్రమించే భూమి హక్కులను సాధారణమైన భూమి రెవెన్యూ పరిపాలన, వ్యవసాయ చట్టాల్లో భాగంగా పరిగణించారు.
- ఫలితంగా గిరిజన వర్గాల అటవీ హక్కులు అటవీ మాన్యువల్స్ లేదా అటవీ నిబంధనల్లో భాగమయ్యాయి.
- కానీ భూమి, అడవి, నీరు మొదలైన సహజ వనరులపై గిరిజన వర్గాలకు సంప్రదాయ పద్ధతిలో వంశపారంపర్యంగా సంక్రమించే మొత్తం హక్కులను, వాటి సంబంధిత జ్ఞాన వ్యవస్థను కూడా మామూలుగానే విస్మరించారు.
- వలస రాజ్యాల పాలక ప్రతినిధులు తమ ఏకాంశ రచనల్లో వివిధ జాతుల పరిశోధనా శాస్త్రవేత్తలుగా మారారు.
- గిరిజన ప్రజలు న్యాయం, భూమి హక్కులు, వారసత్వం, వారసత్వ నియమాలు, నాయకత్వం, వధువు విలువ, కుటుంబం, వివాహం, విడాకుల నియమాలు మొదలైన వాటిపై పాలనాంశాల నిర్వహణ చేపట్టారు.
- ఉదాహరణకు సీజీ క్రాఫోర్డ్ తన 'హ్యాండ్‌బుక్ ఆఫ్ కుకి కస్టమ్స్'లో వారసత్వం, భూమి అద్దె, విడాకుల ధర, విద్య, బానిస ధర, రుణాలు, ప్రమాణాల వంటి విషయాలను ప్రస్తావించారు.
- ఈశాన్య రాష్ట్రాల్లోని అన్ని తెగల్లో గారో చట్టాలను స్వాతంత్ర్యానికి పూర్వమే ఒక క్రమపద్ధతిలో అధ్యయనం చేశారు.
- డబ్ల్యూ జీ ఆర్చర్ 1940ల మధ్యలో సంథాల్ చట్టాల సంకలనంపై ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ అది చాలా సంవత్సరాలుగా ప్రచురితం కాలేదు.
- ఇప్పటివరకు ఇదే సంథాల్ సంప్రదాయ చట్టంపై అత్యంత సమగ్రమైన రచన.
- వలస రాజ్యాల కాలంలోని ఏ ఇతర రచన కంటే ఇది సంథాల్ సంప్రదాయ గిరిజన పౌర చట్టం, న్యాయ పరిపాలనపై సమగ్రంగా చిత్రీకరించింది.
- పౌర చట్టంపై నివేదిక సంథాల్ పౌర చట్టాల ప్రత్యేక లక్షణాలను ప్రత్యేకంగా గుర్తిస్తుంది.
- సంప్రదాయం లేదా ఆచర పరంపర గిరిజన చట్టాల్లో ఒక భాగం లేదా వైఖరికి మార్గదర్శకం మాత్రమే.
- ఇది చట్టంలో తుది నిర్వచనానికి సరిపోలదు. గిరిజన చట్టం నిజానికి ఒక తెగ అంగీకరించే లేదా వారికి వర్తించే సూత్రాల సముదాయం మాత్రమే.
- సంథాల్ చట్టం వాస్తవానికి గిరిజన వైఖరుల సంశ్లేషణ, గ్రామ న్యాయస్థానం నుంచి ఐదు మాంఝిల న్యాయస్థానం వరకు గిరిజన న్యాయస్థానాల సోపాన క్రమాన్ని వివరిస్తుంది.
- అక్రమ సంతానం సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేకపోవడమే సంథాల్ సమాజంలోని స్వతంత్ర లక్షణాల్లో ఒకటి.
- సంథాల్ సమాజంలో సేవకులు కూడా యజమాని కుటుంబ సభ్యులతో సమానంగా ఉండేవారు.
- వారు మొదట సంథాల్‌లు, ఆ తర్వాతనే సేవకులుగా, చివరికి సేవలు చేసే ఇంటి అల్లుడుగాను (ఘర్ జవాయ్) మారవచ్చు.
- సంథాల్ మహిళలు ఎంత స్వేచ్ఛను అనుభవించినప్పటికీ వారికి ఆస్తిపై హక్కు లేదు.
- గిరిజన సంప్రదాయ చట్టాల ప్రత్యేకతను, వాటిని అమలు చేసేందుకు గిరిజనులకున్న అధికారాన్ని వలసరాజ్య పాలకులు అధికారికంగా గుర్తించారు.
- గిరిజనులు తరచుగా తిరుగుబాటు చేసే ప్రాంతాల్లో లేదా వారు ఆధిపత్య సమాజంగా ఉన్న ప్రాంతాల్లో ఇది జరిగింది.
- అటువంటి విషయాల్లో వలస పాలకుల విధానానికి నాలుగు కీలక అంశాలు ప్రాతిపదికగా ఉన్నాయి. మొదటిది గిరిజన నాయకుడు లేదా అధిపతిని గుర్తించడం.
- రెండోది.. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో సృష్టించిన కార్యాలయాల్లో అన్ని పౌర, రెవెన్యూ విధులను ఏకీకృతం చేయడం ద్వారా గిరిజనులకు న్యాయం చేయడం సులభతరమవుతుంది.
- మూడోది.. గిరిజనులకు అవసరమైనది వ్యవస్థ ద్వారా ఏర్పాటయ్యే ప్రభుత్వం కంటే వ్యక్తి ద్వారానే ప్రభుత్వం అందుబాటులో ఉండాలనే సూత్రాన్ని అంగీకరించడం.
- నాలుగోది.. వలస అధికారులు రూపొందించిన రెవెన్యూ చట్టాల్లో గిరిజనుల ఆచార వ్యవహారాలను గుర్తించడం, ముఖ్యంగా ఆచార వ్యవహారాల్లో ఆటవిక భూమిని సొంతంగా కలిగి ఉండటానికి వంశపారంపర్య హక్కులు, కనీస ఆదాయాన్ని చెల్లించే హక్కు, అడవుల్లో సంప్రదాయ హక్కులను అనుభవించడం మొదలైనవి ఉన్నాయి.
- భారత రాజ్యాంగ నిర్మాతలు గిరిజన తెగలకు ప్రత్యేక రాజకీయ, పరిపాలనా చట్రాల నిర్మాణం అవసరాన్ని గుర్తించారు.
- ఫలితంగా గిరిజనుల భూమిపై ఆక్రమణలను నిరోధించడానికి, గిరిజనుల భూమి హక్కులు ఇతర ఆచారాలను నిలబెట్టడానికి ప్రత్యేక నిబంధనలు రూపొందించారు.
- దేశంలోని వివిధ ప్రాంతాల్లో గిరిజన సంప్రదాయ చట్టాలను క్రోడీకరించాల్సిన అవసరం ఉందని ప్రశంసించారు.
- భారత ప్రభుత్వ సంక్షేమ శాఖ వారు గిరిజన సంప్రదాయ చట్టాలను క్రోడీకరించే బాధ్యతను గిరిజన పరిశోధన సంస్థలకు అప్పగించారు.
- గువాహటి హైకోర్టు కోర్టు రజతోత్సవ వేడుకల సందర్భంగా 1973, ఏప్రిల్‌లో ప్రారంభమైన గువాహటి హైకోర్టు లా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా 1980ల్లో గిరిజన చట్టాల క్రోడీకరణ రంగంలో కీలకమైన కార్యక్రమం పూర్తి చేసింది.
- గిరిజనుల సంప్రదాయ చట్టాలను అధ్యయనం చేయాలని కోరుతూ నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ 1976లో గువాహటి హైకోర్టును ఆశ్రయించింది.
- ఈ సంస్థ గిరిజన ప్రజల్లో ప్రబలంగా ఉన్న వివిధ చట్టాల మూలాలు, వాటి పరిణామ క్రమం, వాటి చారిత్రక అభివృద్ధి, ఈశాన్య ప్రాంతంలోని ప్రాథమిక సంశ్లేషణ ప్రభావాలపై న్యాయ పరిశోధన సంస్థ పరిశోధనను ప్రారంభించి పన్నెండు నివేదికలను తయారు చేసింది.
- మొదట 1979, 1980ల్లో గారో, వాంచో తెగలకు సంబంధించిన నివేదికలు ఖరారు చేయబడ్డాయి.
- త్రిపురలోని రియాంగ్ తెగ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై నివేదిక 1981లో వచ్చింది.
- తర్వాత నాగాలాండ్ రాష్ట్రానికి చెందిన మిజో, అసోం రాష్ట్రానికి చెందిన పతి రాభా, మణిపూర్ రాష్ట్రానికి చెందిన తుంగ్‌ఖుల్‌పై నివేదికలు 1982లో వెలువడ్డాయి.
- ఈ నివేదికలు ఆయా తెగలకు చెందిన కుటుంబ వ్యవహారాలు, వివాహం, వరకట్నం, దత్తత, పోషణ, మైనారిటీ, సంరక్షకత్వం, వారసత్వం, వారసత్వ బానిసత్వం, సేవల సంస్థలు, బహుమతి, రుణం, చెల్లింపులు, అమ్మకం, లీజు, తనఖా, భూమి, పరిపాలనా అధికారం, న్యాయ పరిపాలన వంటి అంశాలపై విశ్లేషించాయి.
- న్యూఢిల్లీలోని ఇండియన్ లా ఇన్‌స్టిట్యూట్ వారు మేఘాలయ రాష్ట్రానికి చెందిన గిరిజన ప్రాంతాల్లో ఆచార వ్యవహార చట్టం, న్యాయంపై సమగ్ర అధ్యయనాన్ని రూపొందించారు.
- ఈ అధ్యయనం ఖాసీ, గారో తెగల్లోని సంప్రదాయ చట్టాలకు సంబంధించిన నియమాలు, ఆచారాలు, సంప్రదాయ సంస్థల గురించి వివరిస్తుంది.
- ఈ రచనలోని 19 అధ్యాయాలు వలస రాజ్యాల నుంచి వలస రాజ్యానంతర కాలం వరకు అమల్లో ఉన్న అన్ని చట్టాలు, నిబంధనల కాలక్రమానుసార సమీక్షతో ప్రారంభమవుతుంది.
- ఈ పుస్తకం ఖాసీ/జయంతియా, గారో కొండ ప్రాంతాల్లోని న్యాయ వ్యవస్థలు, వారి గ్రామ సభలు, నివాస విధానాలు, మహిళా వారసత్వం, తల్లి హక్కులు, వివాహం, విడాకులు, ఆస్తి, వర్గీకరణ, దత్తత, సంరక్షకత్వం, వారసత్వం వంటి అంశాలను క్షుణ్ణంగా వివరిస్తుంది.
- వలస రాజ్యాల అనంతర కాలంలో కూడా గిరిజన ఆచార వ్యవహారాల్లో చట్టం, హక్కుల రక్షణకు సంబంధించిన అనేక అంశాలపై అధ్యయనం కొనసాగింది.
- క్రమంగా సువిశాలమైన అఖిల భారత రాజకీయ, పరిపాలన, న్యాయ వ్యవస్థ, అధికారిక చట్టాల పరిధిలోకి గిరిజన వ్యవస్థను చేర్చే దిశగా కదలిక ప్రారంభమైంది.
- వలస రాజ్యాల అనంతరం ఏకీకృత పరిపాలన విధానం విచ్ఛిన్నమైంది. పౌర, న్యాయ, రెవెన్యూ విధులను వేరు చేశారు.
- గిరిజన ప్రాంతాల్లోకి గిరిజనేతరుల వలసలు గిరిజనుల వనరులైన భూమి, అడవిపై తీవ్ర ఒత్తిడిని కలిగించాయి.
- ఈ పరిణామాలపై అన్ని రకాలుగా పెద్ద సంఖ్యలో గిరిజనుల ఉద్యమాల రూపంలో ప్రతిఘటనలు ఎదురయ్యాయి.
- భారతీయ శిక్షాస్మృతి, భారత పౌర నియమావళి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర చట్టాల వ్యవస్థలో గిరిజన సమాజాలను సమీకరించినప్పటికీ గిరిజన సమాజంలో పౌర లేదా సామాజిక స్వభావం గల విషయాల పరిష్కారం వంటి అనేక విషయాల్లో స్వయం ప్రతిపత్తికి భిన్నమైన పెద్ద అవశేష ప్రాంతం మిగిలి ఉందని గమనించాలి.
- నేటికీ అలాంటి సందర్భాల్లో గిరిజన మండలి సమర్థవంతంగా పని చేస్తుంది.
- ఇటీవల కొన్నేళ్లుగా లోక్ అదాలత్ ఏర్పాటు, అట్టడుగు స్థాయిలో కేసుల పరిష్కారంపై ఒత్తిడి, కొన్ని ప్రాంతాల్లో ప్రజా న్యాయస్థానాల పనితీరుతో, స్వల్ప స్వభావం గల వివాదాల పరిష్కార ప్రక్రియలు ఊపందుకున్నాయి.
- ఈ పరిస్థితుల్లో గిరిజన ఆచార చట్టాలను క్రోడీకరించి, ఈ స్థానిక స్థాయి ప్రక్రియలతో అనుసంధానించాల్సిన అవసరం ఉంది.
- ఆంత్రోపాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 1976-77లో గిరిజన ఉద్యమాలు, గిరిజన ఆర్థిక వ్యవస్థలు, గిరిజన సంప్రదాయ చట్టాలు అనే మూడు అంశాలపై ఒక సర్వేను చేపట్టింది.
- దేశంలోని తెగల్లో సంప్రదాయ చట్టం అన్ని అంశాలపై ఏకరీతి గణాంకాలను రూపొందించడానికి గిరిజన ఆచార చట్టం క్రమబద్ధమైన అధ్యయనం చేపట్టింది.
- గిరిజన సమాజాలు తమ సంఘీభావాన్ని, సామాజిక క్రమాన్ని ఎలా కాపాడుకుంటూ వివాదాలను ఎలా పరిష్కరించుకుంటాయనే అంశాలపై దృష్టి సారించే ఈ ప్రాజెక్టు కింద దాదాపు 70 తెగలపై అధ్యయనం చేశారు.
- వేట, ఆహార సేకరణ దశలో 6 తెగల సంప్రదాయ చట్టాలను, వలసలు, కొండలపై మిట్ట నేలలు, సాగుదారులకు చెందిన 7 తెగల సంప్రదాయ చట్టాలను, సంచార జాతులు, చేతి వృత్తుల సమూహాలకు చెందిన 4 తెగల సంప్రదాయ చట్టాలను, గిరిజన రైతులకు చెందిన 23 తెగల సంప్రదాయ చట్టాలను ఈ సర్వేలో అధ్యయనం చేశారు.
- అధ్యయనంలో భాగంగా బహుభార్యాత్వ సంప్రదాయాన్ని పాటించే నమూనా కోసం ఉత్తరప్రదేశ్‌లో జౌన్సారీ తెగ సంప్రదాయాలను, మాతృస్వామ్యం నుంచి పితృస్వామ్యానికి మారే నమూనా కోసం అసోంలోని రాభా వంటి కొన్ని ప్రత్యేక తెగల సంప్రదాయాలనూ గుర్తించారు.
- గిరిజన మండలులు విచారించే నేరాల ఉద్దేశం, స్వభావాన్ని, వివాదాల పరిష్కార విధానం, సంప్రదాయ కార్యాలయాలు, వాటి యజమానులు, గిరిజన న్యాయ స్థానాలు, చట్టబద్ధమైన పంచాయతీల రాజ్యాంగ విధులు, ఈ సంస్థల ప్రభావం, వివాద పరిష్కార ప్రక్రియలు పద్ధతులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపే రాష్ట్రంలోని ప్రస్తుత చట్టాలు, నిబంధనలను ప్రత్యేకంగా గుర్తు చేస్తుంది.
- కొన్ని పత్రాల్లో జాతి శాస్త్రం గురించి, ముఖ్యంగా కుటుంబం, వివాహం, బంధుత్వం గురించి ఎక్కువగా చర్చించాయి.
- ఆచార సంప్రదాయ చట్టాలు, మార్పులపై దృష్టి కేంద్రీకరించింది.

----- యోజనతో..

'యోజన' సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్-అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ ప్రాసెసెస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 9
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **అర్హతలు:** ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ టైపింగ్ వచ్చి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 17
- **వెబ్‌సైట్:** http://www.ampri.res.in

### ఎన్ఎండీసీ స్టీల్‌లో..

**ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 934
- **పోస్టులు:** సీఈ (కాంట్రాక్ట్ ఎంప్లాయ్)
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో ఐటీఐ, డిగ్రీ, బీటెక్/బీఈ లేదా పీజీ, ఎంబీఏ, సీఏ, ఎంఏతో పాటు అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 8
- **వెబ్‌సైట్:** https://nmdcsteel.nmdc.co.in

### హాల్‌లో...

**హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** డిప్లొమా టెక్నీషియన్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 7
- **వెబ్‌సైట్:** http://www.hal-india.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి : జాగ్రఫీ, భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# I am a Regular student, .....?

డీఎస్సీ, ఎస్ఐ, పీసీ, వీఆర్‌వో ప్రత్యేకం
ఇంగ్లిష్

**1. ....Tea which I am drinking is hot.**
1) a 2) an 3) the 4) No article

**2. He drinks ..... tea everyday.**
1) a 2) an 3) the 4) No article

**3. ..... times of India is an established Newspaper.**
1) a 2) an 3) the 4) No article

**4. ......... English is a very popular language in the world.**
1) a 2) an 3) the 4) No article

**5. I went to ..... school to meet the principal.**
1) a 2) an 3) the 4) No article

**6. ...... Head master has instructed the teachers to follow the rules of the school.**
1) A 2) An 3) The 4) No article

**7. When he reaches home at 6 P.M. everyday, his wife is ready with .... cup and saucer to offer coffee.**
1) a 2) an 3) the 4) No article

**8. Ronaldo is a famous player of .... foot ball.**
1) a 2) an 3) the 4) No article

**9. ......pen is mightier than the sword.**
1) A 2) An 3) The 4) No article

**10. I went to ... temple with my parents and my cousin sisters.**
1) a 2) an 3) the 4) No article

**11. According to ..... government estimates at least four million tonnes of sugar will have to be imported this year because of a poor monsoon.**
1) a 2) an 3) the 4) No article

**12. We must ensure that all our records are computerised for .... next year.**
1) a 2) an 3) the 4) No article

**13. When I was young. I used to collect ..... stamps as a hobby.**
1) a 2) an 3) the 4) No article

**14. Mohan is ..... honest person and Shivaji is .... ordinary person.**
1) a,a 2) a, an 3) an,an 4) an, a

**15. I have been working here for ..... hour.**
1) a 2) an 3) the 4) No article

**16. I like .... gold but .... gold chain is mine.**
1) a, the 2) the, a 3) No article, the 4) No article, No article

**17. I go to ..... college everyday but today my father is coming to .... college to pay the fee.**
1) No article, No article
2) No article, the
3) the, the
4) the, No article

**18. 1) He invited them to the lunch**
**2) They have arranged the lunch at the Mourya Inn.**
1) 1 - is correct
2) 2 - is correct
3) 1 and 2 are correct
4) 1 and 2 are incorrect

**19. 1) Charless Babbage invented the computer.**
2) Marcony invented the radio.
1) 1 is correct, 2 is incorrect
2) 1 is incorrect, 2 is correct
3) 1 is correct, 2 is also correct
4) 1 is incorrect, 2 is also incorrect

**20. Find out the grammatically 'correct' sentence.**
1) Don't make a noise
2) I have thirst for English
3) Bananas are sold at five rupees dozen
4) She can type forty words minute

**21. Find out the grammatically 'correct' sentence.**
1) This is an hotel
2) This is an humble beginning
3) He is a habitual drunkard
4) Wait a hour

**22. Find out the error part.**
My school is (1)/ within hundred yards (2)/ from the main road(3)/ No error (4)
1) 1 2) 2 3) 3 4) 4

**23. Teachers were instructed (1)/to follow an uniform method (2)/of evaluation (3)/ No error**
1) 1 2) 2 3) 3 4) 4

**24. I am not wealthy so I cannot afford to buy .... expensive car.**
1) a 2) an 3) the 4) No article

**25. Both the civilians and .... army men joined the first world war.**
1) a 2) an 3) the 4) No article



**26. Somebody has stolen my purse,.......?**
1) has it 2) have they 3) haven't they 4) will they

**27. Raju sings songs,.............?**
1) did he 2) Doesn't he 3) didn't he 4) can't he

**28. Nothing is impossible, .........**
1) Is it 2) Isn't it 3) will it 4) did it

**29. Take it immediately,......?**
1) Don't you 2) Will you 3) Do you 4) Is it

**30. Nobody is standing there, ..........?**
1) is it 2) Are they 3) Aren't they 4) Will they

**31. I am a Regular student, .........?**
1) Am I 2) Are I 3) Aren't I 4) Amn't I

**32. They organised the party, ............?**
1) Don't they 2) Didn't they 3) Will they 4) Won't they

**33. This is Ravibabu, .........?**
1) Is it 2) Is this 3) Isn't this 4) Isn't that

**34. Let us meet them, .......?**
1) Shall we 2) Don't we 3) Can we 4) Didn't we

**35. Some of us called them yesterday, .....?**
1) Didn't we 2) Don't we 3) Shall we 4) Aren't they

**36. She has completed her work, ......?**
1) Has she
2) Hasn't she
3) Had she
4) Hadn't she

**37. Little water is in the bottle, .....?**
1) Is it 2) Isn't it 3) Don't it 4) Doesn't it

**38. We win the match.**
1) Did we win the match?
2) Do we win the match?
3) Will he win the match?
4) Don't we win the match?

**39. We bought bananas yesterday.**
1) Didn't we buy bananas yesterday?
2) Do we buy bananas yesterday?
3) Did we buy bananas yesterday?
4) Will we buy bananas yesterday?

**40. She is very sharp.**
1) Was she very sharp?
2) Isn't she very sharp?
3) Is she very sharp?
4) Are you very sharp?

**41. We develop it.**
1) Do we develop it?
2) Does she cuts them?
3) Did she cut them?
4) Will she cut them?

**42. She cut them.**
1) Does she cut them?
2) Did she cut them?
3) Does she cuts them?
4) Will she cut them?

**43. They did not hurt her yesterday.**
1) Didn't they hurt here yesterday?
2) Did they hurt her yesterday?
3) Did they hurts her yesterday
4) Don't they hurt her yesterday?

**44. She took supper.**
1) Did she took supper?
2) Did she takes supper?
3) Did she take supper?
4) Doesn't she comes here?

**45. She doesn't come here.**
1) Does she come here?
2) Doesn't she came here?
3) Doesn't she come here?
4) Doesn't she comes here?

**46. We have taken it.**
1) Have we taken it?
2) Haven't we taken it?
3) Did we take it?
4) Doesn't we take it?

**47. She can start a business. It is a .....**
1) Possibility
2) Command
3) Polite request
4) Ability

**48. Which sentence expresses moral obligation from the following.**
1) She may get good marks
2) She must solve my problems
3) She ought to get Govt. job
4) She used to get good marks.

**49. Geeta may drive the car. It is a ...**
1) Doubt 2) Command 3) Possibility 4) Permission

**50. You should learn English properly. It is a..**
1) Command
2) Permission
3) Ability 4) Possibility

*ANSWER*

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-4 | 3-3 | 4-4 |
| 5-3 | 6-3 | 7-1 | 8-4 |
| 9-3 | 10-4 | 11-3 | 12-3 |
| 13-4 | 14-3 | 15-2 | 16-3 |
| 17-2 | 18-2 | 19-3 | 20-1 |
| 21-3 | 22-2 | 23-2 | 24-2 |
| 25-3 | 26-3 | 27-2 | 28-1 |
| 29-2 | 30-2 | 31-3 | 32-2 |
| 33-3 | 34-1 | 35-1 | 36-2 |
| 37-2 | 38-2 | 39-3 | 40-3 |
| 41-1 | 42-2 | 43-1 | 44-3 |
| 45-3 | 46-1 | 47-4 | 48-3 |
| 49-3 | 50-4 | | |

**Rajkumar**
**Facalty**
**Akr Study Circle**
**Vikarabad**